వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

బుధవారం 05 ఫిబ్రవరి 2025

# వైభవంగా రధసప్తమి వేడుకలు

ఒంటిమిట్ట పిబ్రవరి4 ప్రభాతవార్త:



స్ధానిక కోదండరామాలయంలో మంగళవారం రథ సప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం వేకువ జామునే ఉత్సవ మూర్తులకు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆర్యకులు వీణరాఘువాచార్యులు, మనోజ్‌కుమర్‌లు స్వామివారిని ప్రత్యేక ంగా అలంకరించారు. రెండు తెలుగురాష్ట్లలనుంచి భక్తులు విచ్చేసి కోదండరామున్ని దర్శించుకోని తీర్ధ ప్రాసాదాలు స్వీకరించారు.అనంతరం గ్రామెత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ నవీన్,

# వేంకన్న వార్షిక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

పులివెందుల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :



పులివెందుల లోని శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వేంకటరమణ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం అంకురార్పణ చేశారు. బుధవారం నుండి ఈ నెల 15వ తేది వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం సాయంత్రం సేనాధిపతి ఉత్సవం నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా స్వామి వారు అమ్మవార్లతో కలిసి ఒక్కొక్క రోజు ఒక్కొక్క వాహనం పై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. భక్తులు పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటి సభ్యులు కోరారు.

# కబ్జాలపై ఎవరినీ ఉపేక్షించం





కడప ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

జిల్లాలో జరిగిన భూ కబ్జాలపై విచారణ చేపడుతున్నామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. రాబోయే వేసవి దృష్ట్యా జిల్లాలో తాగునీటి కల్పనకు అధిక ప్రాధాన్య తాను ఇస్తున్నామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థిక సహాయం పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. కలెక్టరేట్ లో మంగళవారం జరిగిన డీఆర్సీ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. సమావేశంలో జిల్లాలో చేపట్టబోయే అభివృద్ధి పనులపైనా, పలు సమస్యలపైన చర్చించామన్నారు. శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతిపైన సమీక్షించామన్నారు. ముఖ్యంగా రాబోయే వేసవి దృష్ట్యా కడపలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ సొంత నియోజక వర్గం పులివెందుల పట్టణంలో తీవ్ర తాగునీటి కొరత ఏర్పడిందన్నారు. ఎన్డీయే పాలనలో పులివెందుల వాసులకు తాగునీటి కష్టాలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాతో పాటు రాష్ట్రంలోనూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామన్నారు. ఇప్పటికే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక అందజేస్తున్నామని తెలిపారు. జగన్ రెడ్డి చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామన్నారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ పనిచేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నిర్వహించబోతున్నామన్నారు. దీనిలో భాగంగా 26 జిల్లాల్లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించామన్నారు. దేశంలో ఏరాష్ట్రంలోనూ లేనివిధంగా పెన్షన్లను రూ.4 వేలు అందజేస్తున్నామన్నారు.

### త్వరలో 3 సూపర్ సిక్స్ పథకాలు

త్వరంలో మూడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థిక సహాయం పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు కాబోతున్నాయన్నారు. ప్రధాని నరేంద్రమోడి ఆశీర్వాదంతో విశాఖ ఉక్కు పరిశ్రమకు ఊపిరొచ్చిందన్నారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. రాష్ట్రమంతా రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఇలా రాష్ట్రమంతటా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

### కబ్జారాయుళ్లను ఉపేక్షించం..

జిల్లాలో వేల ఎకరాల్లో భూములు అన్యాక్రాంతయ్యాయని, కబ్జాలపై విచారణ సాగుతోందని, ఆక్రమణలకు పాల్పడేవారు ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. గత ప్రభుత్వ హయాం కడపలో కబ్జాలకు అంతేలేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ భూములు, అటవీ భూములను కబ్జాలు చేశారన్నారు. తమ ప్రభుత్వం కబ్జాలపై కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రమంతంటా రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఈ సదస్సుల్లో వచ్చిన వినతులకు పరిష్కారాలు సైతం చూపుతున్నామన్నారు. కడప జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు 12,425 వినతులు రాగా, వాటిలో 3,884 దరఖాస్తులకు పరిష్కారాలు చూపామన్నారు. మిగిలిన అర్జీలకు త్వరలో పరిష్కారాలు చూపుతామని మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులో అందిన భూ సమస్యల దరఖాస్తులను

# వేగవంతంగా పరిష్కరించాలి



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )

రాష్ట్ర ప్రభుత్వం భూ వివాదాలు లేని గ్రామాలే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సదస్సుల్లో అందిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాజంపేట ఎంపీడీవో కార్యాలయంలో మండలానికి సంబంధించి పిజిఆర్ఎస్ మరియు రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తుల పరిష్కారం అంశంలో సబ్ కలెక్టర్ నైదియాదేవితో కలిసి తాసిల్దారు, మండల సర్వేయర్, వీఆర్వోలతో కలెక్టర్ సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తెలిపారు. రాజంపేట మండలానికి సంబంధించి పి జి ఆర్ ఎస్ ద్వారా 26 భూ వివాదాలు అర్జీలు అందాయని, అలాగే రెవెన్యూ సదస్సులలో 271 దరఖాస్తులు అందాయన్నారు. వీటిని నిర్ణీత కాల పరిమితిలోగా క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి నాణ్యతతో వేగంగా పరిష్కరించాలని సూచించారు. పి జి ఆర్ ఎస్ లేదా రెవిన్యూ సదస్సులలో. గ్రామంలో అన్నదమ్ముల సమ్యస్యలు, ముటేషన్స్, సరిహద్దు సమస్యలు ఎక్కువగా వస్తూ ఉంటాయని సమన్వయంతో అందరూ కలసి వాటిని పరిష్కరించడంతో మరింత సులభతరం అవుతుందని అన్నారు. ముటేషన్స్ లో సదరు కుటుంబ సభ్యులు భాగ పరిష్కారం చేసుకొని వస్తే త్వరగా ముటేషన్ చేయడం జరుగుతుందని దరఖాస్తుదారులకు వివరించాలన్నారు. ఒకవేళ వారు స్పందించకుంటే చట్ట ప్రకారం నోటీసులు జారీ చేసి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిష్కారంపై స్వయంగా పర్యవేక్షణ చేయాలని సబ్ కలెక్టర్కు సూచించారు. రెవిన్యూ సర్వీసులు ఒక క్లిష్టమైన ప్రక్రియ. ప్రజలతో మంచిగా గౌరవంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాల్సి ఉంటుంద్జి.ప్రభుత్వ నిబంధనలు మార్గదర్శకాల మేరకు విధి నిర్వహణలో నిక్కచ్చిగా పనిచేసినప్పుడు ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. నిక్కచ్చిగా పనిచేసినప్పుడు ఒత్తిడిలు రావడం సహజమని... అంతమాత్రాన అధైర్య పడకుండా నిబంధనల మేరకు పనిచేయాలని సూచించారు. మీరందరూ ఒక కుటుంబంలా కలిసి పని చేసినప్పుడు సమస్యను అధిగమించే అవకాశం ఏర్పడుతుంది. ఎవరి పైన అయినా ఒత్తిడి ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. అంతకు ముందుగా రాజంపేట మండలం బ్రాహ్మణపల్లి లో సర్వేనెంబర్ 101/3 లో అందిన ముటేషన్ పరిష్కారం అంశాన్ని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో తాసిల్దారు పీర్ మున్ని, ఎంపీడీవో వరప్రసాదరావు, సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి





కడప ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పలు విభాగాలను జిల్లా ఎస్.పి శ్రీ ఈ.జి అశోక్ కుమార్ మంగళవారం పరిశీలించారు. పోలీస్ ట్రాన్స్ పోర్ట్ విభాగం ను పరిశీలించి పలు సూచనలు చేశారు. కల్పతరు పోలీస్ వెల్ఫేర్ స్టోర్స్ సూపర్ మార్కెట్‌ను సందర్శించి అందులో లభించే కిరాణా, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వస్తువుల గురించి ఆరా తీశారు. నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ సిబ్బందికి అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ జిమ్‌ను సందర్శించి అందులోని పరికరాలను పరిశీలించారు.అనంతరం పోలీస్ సంక్షేమంలో భాగంగా నిర్వహిస్తున్న పుష్పగిరి గ్యాస్ ఏజెన్సీ ని పరిశీలించారు. కనెక్షన్లు గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సంక్షేమ ఆస్పత్రిని పరిశీలించారు. రోగులకు చికిత్స అందించేందుకు ఎలాంటి సౌకర్యాలు, పరికరాలు ఉన్నాయో ఆస్పత్రి వైద్యురాలు డా.మేరీ సుజాత ను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా..ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వాటర్ ప్యూరిఫైయర్ ప్లాంట్‌ను సందర్శించి పరిశీలించి పలు సూచనలు చేశారు. బెల్ ఆఫ్ అర్మ్స్, బాంబు డిస్పోజల్ టీం, డాగ్ స్క్వాడ్ విభాగాలను పరిశీలించి సిబ్బంది కి పలు సూచనలు చేశారు. పోలీస్ జాగిలాల గురించి ఆరా తీశారు. జాగిలాలను జాగ్రత్తగా చూసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఉమేష్ చంద్ర స్మారక కల్యాణమండపం ను సందర్శించి పరిశీలించారు. జిల్లా ఎస్.పి గారి వెంట ఆర్.ఐలు టైటస్, ఆనంద్, వీరేష్, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

# కొనసాగుతున్న వెటర్నరీ విద్యార్థుల నిరవధిక సమ్మె



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :

వెటర్నరీ విద్యార్థులు తమ స్టఫ్ అండ్ పెంపును కోరుతూ నేడు రెండవ రోజు నిరవధిక సమ్మెను కొనసాగించారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మిగతా వైద్య విద్యార్థులతో సమానంగా తమకు కూడా తగినంత స్టైపెండ్ కల్పించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని గోపవరం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జె.వి. రమణ, రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీలత, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ శోభామణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ చంగల్ రాయులు, అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య, ఓ.ఎస్.ఏ డాక్టర్ వేణు విద్యార్థులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరానికి చేరుకొని విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకొని తాము ప్రభుత్వ అధికారుల దృష్టికి మీ యొక్క విన్నపాన్ని తీసుకువెళ్ళాము ఒక నెల సమయం ఇవ్వాలని విద్యార్థులకి సూచించారు. అయితే విద్యార్థులు మాట్లాడుతూ పశు వైద్య విద్యార్థుల స్టైఫెండ్ గత 12 ఏళ్లుగా కేవలం 7000 మాత్రమే ఉందని, మూడు నెలల క్రితం పశుసంవర్ధక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యూనివర్సిటీకి వచ్చినప్పుడు మా యొక్క రిప్రెసెంటేషన్ ఇచ్చామని, కానీ తమ స్టైఫెండ్ పెరగలేదు గత ఆరు నెలలుగా తాము స్టైఫండ్ పెరుగుతుంది అనే ఆశతో వేచి చూసామని, ప్రభుత్వం మా యొక్క స్టైఫండ్ 7000 నుంచి మిగతా వైద్య విద్యార్థులకు ఇస్తున్న విధంగా పెంచేంతవరకు తమ యొక్క సమ్మెను విరమించమని అధికారులకు తెలిపారు. అలాగే తాము ప్రభుత్వానికి మరియు యూనివర్సిటీ అధికారులకు వ్యతిరేకంగా తమ సమ్మెను నిర్వహించటలేదని విద్యార్థులు స్పష్టం చేశారు.

# నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులు

కడప ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని, విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని జిల్లా ఇంచార్జి మంత్రి సవిత అన్నారు. మంగళవారం స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు నందు 37 వ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంధర్భంగా జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించాలని, అలాగే ఆడపిల్లలు కూడా అన్ని రంగాలలో రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు క్రమశిక్షణ కు మారుపేరుగా ఉందని అన్నారు. క్రీడలవల్ల ప్రతిభాపాటవాలు, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగు తుందన్నారు. క్రీడలలో గెలుపు, ఓటములు సహజం అని ఎప్పుడు పాజిటివ్ గా ఉండాలన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. భావితరాల భవిష్యత్ కోసం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పునాది రాళ్లు వేస్తున్నారని అన్నారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ 2047 విజన్ ఆలోచన తో రేపటి కొరకు ముందుకు వెళ్తున్నారన్నారు. మనందరికోసం ఎంతో కష్ట పడుతున్నారని అన్నారు. విద్య, క్రీడల తోపాటు టెక్నాలజీని ఎంతవరకు ఉపయోగించాలో అంతే ఉపయోగించాలని అన్నారు. లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. తలిదండ్రులు మీ కోసం ఎంతో అహర్నిశలు కష్ట పడతారని వారి కష్టం మరచి గర్వించేలా కష్టపడి చదవాలని అన్నారు. అన్ని రంగాలలో ముందుండాలని, అలాగే బాలికలు కూడా బాలుర తో పాటు ముందుడాలని అన్నారు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు నందు 37 వ క్రీడా దినోత్సవ వేడుకలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్రీడలు మన జీవితంలో ముఖ్య పాత్ర వహిస్తాయన్నారు. అన్ని అంశాల్లో చురుగ్గా ఉంటామని, క్రీడల వల్ల నాయకత్వపు లక్షణాలు, ఆలోచనలు వస్తాయని, ఉన్నతస్థాయి ఎదుగుదలకు దోహద పడతాయన్నారు. ఆడపిల్లలు కూడా అన్ని రంగాలలో రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు కు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షిస్తున్నన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు, పొలిట్ బ్యూరో శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు విద్యార్థులు మంచి క్రమశిక్షణ తో ఉన్నారని అన్నారు. 37 వ క్రీడా దినోత్సవ వేడుకలలో మార్చిపాస్ట్ ఎంతో అద్భుతంగా చేసారని అన్నారు. ఎంతో మంది మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు విద్యార్థులు కడప నగరంలో ట్రాఫిక్, ట్రాన్స్పోర్ట్, స్వచ్ఛంద్రప్రదేశ్ తదితర ఎన్నో కార్యక్రమాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని అభినందనలు తెలిపారు. తొలుత మంత్రివర్యులు 37వ క్రీడా దినోత్సవ వేడుకల మార్చిపాస్ట్ వందనం స్వీకరించారు. 37వ క్రీడా దినోత్సవ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం క్రీడా దినోత్సవ ప్రతిజ్ఞ చేసారు. టిడిపి జిల్లా అధ్యక్షులు, పొలిట్ బ్యూరో శ్రీనివాసులు రెడ్డి క్రీడాజ్యోతిని వెలిగించారు. మంత్రి వర్యులు 37వ క్రీడా దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈవో శంశుద్దీన్, ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు డైరెక్టర్ ఏం. వివేకానందరెడ్డి, ప్రిన్సిపల్ పి. హరి కృష్ణ, ఇంచార్జి సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రమాదం అంచున రహదారి వంతెన

మైదుకూరు, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:



మైదుకూరు నుండి పోరుమామిళ్ల, విజయవాడ వెళ్లే రహదారిలో రంధ్రాలతో ప్రమాదం అంచున వంతెన నిత్యం వాహనాలు, రవాణా ఎక్కువగా వెళ్లే వాహనాలు అత్యధిక లోడుతో వెలుతూ ఉంటాయి. ఇదే రహదారిలో గ్రామీణ రైతులు ప్రజలు అవసరాల నిమిత్తం పట్టణానికి వస్తు వెళ్తూ ఉంటారు.ఈ మధ్యకాలంలో రంధ్రాలు పడి ప్రమాద కరంగా ఉన్న వంతెనను రంధ్రాలు కనిపించకుండా ప్రయత్నాలు చేస్తూ చేతులు దులుపు కుంటున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చేయడం లేదు కేసీ కెనాల్ కొండపేట కాలువకు నిత్యం రైతులకు వరి సీజన్లో నీళ్ల వెళుతూ ఉంటాయి. రక్షణ గోడ కూడా సరిగా లేదు అనేకసార్లు మద్యం మత్తులో చాలామంది కాలువలో పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. నైట్ టైం గ్రామీణ ప్రజలు కిందపడిన సందర్భాలు కూడా ఉన్నాయి. అంతేకాకుండా రవణా సౌకర్యం ఇబ్బందులు లేకుండా ప్రమాదం జరగక ముందే ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామీణ,పట్టణ,ప్రజలు వాహన దారులు వేడుకుంటున్నారు.

## మదనపల్లె తహశీల్దార్‌గా ధనంజనేయులు

మదనపల్లె, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :



మదనపల్లె తహశీల్దార్‌గా ధనంజనేయులను నియామకంచేస్తూ జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో మదనపల్లె తహశీల్దార్‌గా ఉన్న ఖాజాబీని నిమ్మనపల్లె తహశీల్దార్‌గా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ ధనంజనేయులను మదనపల్లెకు బదిలీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రెండు రోజుల్లో మదనపల్లె తహశీల్దార్‌గా ఆయన బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చాలి

మదనపల్లె, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :



కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చాలని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్వరితగతిన ప్రజలకు నెరవేర్చాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలన్నారు. అదే విధంగా విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంటును విడుదల చేయాలన్నారు. కరువుగడ్డగా పేరుపొందిన రాయలసీమకు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని పెంచి పదివేల క్యూసెక్కుల నీటిని అదనంగా విడుదల చేయాలన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పుకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకుల పనులను పూర్తి చేసి మదనపల్లె నియోజకవర్గానికి తాగు, సాగునీరు అందించాలన్నారు. వేసవిలో ప్రజలు తాగునీటితో ఇబ్బంది పడకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

## నిమ్మనపల్లె తహశీల్దార్‌గా ఖాజాబీ

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె తహశీల్దార్‌గా ఖాజాబీని నియామకం చేస్తూ జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో నిమ్మనపల్లె తహశీల్దార్‌గా ఉన్న ధనంజనేయులను మదనపల్లె తహశీల్దార్‌గా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ ఖాజాబీని నిమ్మనపల్లెకు బదిలీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నిమ్మనపల్లె తహశీల్దార్‌గా ఆమె బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## కార్యకర్తలకు అన్నివిధాల మంచి చేసేందుకు జగన్ సిద్ధం

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :



వైకాపా కార్యకర్తలను అన్ని విధాల ఆదుకునేందుకు, వారికి మంచి చేసేందుకు వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ అన్నారు. నిమ్మనపల్లె మండలంలోని ముష్టూరు పంచాయితీ, చల్లావారిపల్లెలో మంగళశారం వైసిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజాసంక్షేమం కోసం పనిచేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యకర్తలు ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యకర్తల సమావేశంలో నిస్సార్‌అహ్మద్‌తో పాటు వైసిపి నాయకులు రమణారెడ్డి, రెడ్డిశేఖర్, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల సమస్యలు పరిష్కరించండి

వేంపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :



రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వినతి పత్రం సమర్పించినట్లు కడప జిల్లా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షులు బిఎస్ రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం ఉండవల్లిలోని ఆయన కార్యాలయంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కడప జిల్లా నుండి తనతోపాటు గౌరవ అధ్యక్షులు ఎన్ సోమశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. బాల సుబ్బారెడ్డి లు పాల్గొన్నట్లు ఆయన తెలియజేశారు. పాఠశాలల గుర్తింపును రెన్యువల్ చేసే సమయంలో ప్రస్తుతం ఇస్తున్న 8 సంవత్సరాల గడువును 10 సంవత్సరాలకు పెంచాలని, అగ్నిమాపక శాఖ జారీ చేసే నిరభ్యంతర సర్టిఫికెట్ గడువు సంవత్సరము నుండి ఐదు సంవత్సరాలకు పెంచాలని, గతంలో తెలుగు మీడియం కు అనుమతి తీసుకున్న పాఠశాలలకు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలుగా మార్చుకునే అవకాశం ఇవ్వాలని, ప్రవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని ప్రకటించాలని , పాఠశాలల లీజు డీడ్ రిజిస్ట్రేషన్ కాకుండా అగ్రిమెంట్ అంగీకరించాలని విజ్ఞప్తి చేశారని తెలిపారు. అన్ని విషయాలను పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకోగలమని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, చిరంజీవి, శ్రీకాంత్, అశోక్ బాబులు పాల్గొన్నారు.

## సేవా హస్తాన్ని దాటిన వేంపల్లి మానవత స్వచ్ఛంద సంస్థ

వేంపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :



వేంపల్లి, మానవత సంస్థ మరోసారి తన సేవా విధానాన్ని దాటుకుంది. వేంపల్లి రెడ్డయ్య కాలనీలో నివసిస్తున్న ఎం. విజయకుమార్ సోదరి ఎం. సరోజమ్మ గత రాత్రి అనారోగ్యంతో మరణించారు. ఆమె అంతిమ సంస్కారాలను నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న మానవత కుటుంబ సభ్యులు సంస్థ సత్వర స్పందన చూపింది. మానవత సంస్థ రూ.5000 ఆర్థిక సహాయం అందించగా, అడ్వైజరీ బోర్డ్ సభ్యులు ఫారెస్టర్ మధు రూ.1000, రెడ్డయ్య కాలనీకి చెందిన సిద్ధులు ఈశ్వర్ రూ.500 రూపాయలు సహాయం చేశారు. అంతేకాకుండా, శాంతిరథం కూడా ఏర్పాటు చేయడం ద్వారా మృతదేహం గౌరవంగా అంతిమ యాత్రకు పంపించే బాధ్యతను మానవత సంస్థ నిర్వర్తించింది. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి, కోచైర్మన్ కావలి కృష్ణ తేజ, కన్వీనర్ బుజ్జ రంగారెడ్డి, రీజనల్ చైర్మన్ చల్లా బాలాజీ, అలాగే అడ్వైజరీ బోర్డ్ సభ్యులు ఫారెస్టర్ మధు, డాక్టర్ రాజారాం, డాక్టర్ యోగేశ్వర బాబు, సిద్ధులు ఈశ్వర్, పోతిరెడ్డి గోపి, మానవత అధ్యక్షులు పోతిరెడ్డి శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ రెడ్డయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ

లక్కిరెడ్డిపల్లె : ఫిబ్రవరి 04 ప్రభాతవార్త

రెండు రోజుల క్రితం మాజీ ఎంపీపీ రెడ్డయ్య ఇంటిపై జరిగిన దాడి నేపథ్యంలో మంగళవారం లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి జాండ్రపల్లెకు వెళ్లి జడ్పిటిసి రమాదేవి కుటుంబాన్ని పరామర్శించి, దాడి జరిగిన విషయంపై ఆరా తీశారు. వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ రమేష్ కుమార్‌రెడ్డి దాడి జరిగిన విషయం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీదేవి, అంబాబత్తిన రమేష్, మైనార్టీ నాయకులు చాన్ బాషా, తదితరులు ఉన్నారు.



## టిడిపి, వైకాపా దొందూ దొందే

వేంపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :



రాష్ట్రంలో ప్రజా స్వామ్యాన్నీ ఖూనీ చేయడంలో వైకాపా, టిడిపి కూటమి దొందూ దొందే అని, ఇందుకు మునిసిపల్, కార్పొరేషన్ ఎన్నికలే నిదర్శన అని ఏపీసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు. వేంపల్లిలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు నిధులు, విధులు, అధికారాలు బదిలీ చేయకుండా నిర్వీర్యం చేశాయని, అవి ఉత్సవ విగ్రహాలుగా, చేతికి 6 వ వ్రేలిగా తయారయ్యాయని తెలిపారు. అటువంటి వాటిలో పదవులను కైవసం చేసుకునేందుకు 2021 లో వైకాపా పార్టీ అప్రజాస్వామికంగా, అనైతికంగా, అధికార దుర్వినియోగానికి పాల్పడి 95 శాతం పైగా కైవసం చేసుకుందన్నారు. ఆనాడు కాంగ్రెస్, వామ పక్ష పార్టీలతో పాటు టిడిపి కూటమి పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్య ప్రియులందరూ వైకాపా చర్యలను ఖండించారు. నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష అన్నట్లు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికార దుర్వియోగం చేసి మున్సిపాలిటీలను, కార్పొరేషన్ల ను కైవసం చేసుకోవాలని ప్రయత్నించడం శోచనీయం అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి కూటమి కి కూడా అదే గతి పడుతుందని ఆయన చెప్పారు. అప్రజాస్వామిక పార్టీలైన వైకాపా, టిడిపి కూటమి పార్టీలను రాష్ట్ర పొలిమేరల నుండి తరిమి కొడితే తప్ప రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మనుగడ సాగించ లేదన్నారు.

## ముగ్గురాయి అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి



కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

వేముల మండలం వేల్పులలో టిఫిన్ బైరైటీస్ కు చెందిన మైనింగ్ భూమిలో సుమారు రూ. 200 కోట్ల విలువైన ముగ్గురాయి అక్రమంగా తొవ్వుతున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, మాజీ అధ్యక్షులు వంగల శశి భూషణ్ రెడ్డి లు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం కడపలో జిల్లా ఎస్పీ ఈజి. అశోక్ కుమార్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ముగ్గురాయి అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ఎస్పీ కి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సహజ సిద్ధ సంపద అయిన ముగ్గురాయిని అక్రమంగా తవ్వుతూ ప్రభుత్వానికి ఎటువంటి పెనాల్టీలు చెల్లించకుండానే కోట్లు రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల తనిఖీ.



కలకడ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

మండలంలోని అంగన్వాడి కేంద్రాలను సచివాలయాలను ఎంపీడీవో అబ్దుల్ రహీం తనిఖీలు నిర్వహించారు. కలకడ, బాలయ్య గారి పల్లి పంచాయతీలలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను తనిఖీలు నిర్వహించి స్థితిగతులపై ఆరాధిస్తున్నట్లు తెలిపారు అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు ఇస్తున్న పౌష్టిక ఆహారం తనిఖీలు నిర్వహించి వారికి అందించే ఆహార పదార్థాలను పనికి నిర్వహించి రికార్డును సచివాలయ రికార్డులను సిబ్బంది హాజరు పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చిన్నారులు పట్ల శ్రద్ధ చూపి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం అందించాలన్నారు అనంతరం బాలింతలు గర్భవతులకు బాల అమృతం కోడి గుడ్డు అందజేసినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నాగమణి నాయక్, పంచాయతీ కార్యదర్శి దేవేంద్ర, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా కూలగూరు గంగమ్మ తిరణాలు రాథోత్సవం

రామసముద్రం పిబ్రవరి 4ప్రభాతవార్త

రామసముద్రం మండలం లోని కర్ణాటక రాష్ట్రం శ్రీనివాసపురం తాలుక సోమయాజుల పల్లె హోబలి కూలగూరు గ్రామంలో వెలిసిన అతిపురాతన గంగమ్మ తిరుణాలు మరియు రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ తిరుణాలు రాథోత్సవం తిలకించిడానికి ఆంధ్ర, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రల నుండి వేళ్ళ సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లుంచుకున్నారు. రథోత్సవం లాగడానికి భక్తులు పోటీపడ్డారు, రథంపై అరటి కాయలు, మిరియాలు, ఉప్పు రథం పై వేసి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## క్యాన్సర్ పై విజయం



వాల్మీకిపురం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం అని వాయల్పాడు సామాజిక వైద్యశాల ప్రధాన వైద్యులు డాక్టర్ రవికుమార్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా వాయల్పాడు ప్రభుత్వ వైద్యశాల నందు క్యాన్సర్ పై ప్రజలకు అవగాహనా సమావేశం నిర్వహించడం జరిగింది. డి. ఎమ్. హెచ్. ఓ. ఆదేశాల మేరకు ఆరోగ్యవిద్యాధికారి మహమ్మద్ రఫీ ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భముగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవనసైలి మరియు ప్రవర్తన తో క్యాన్సర్ ను నియంత్రణ చేయవచ్చు అన్నారు. ఇప్పటికే గత సంవత్సరము నవంబర్ 15 నుండి ఇంటింటి క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుచున్నదని అన్నారు. గుట్కా, పొగాకు త్రాగడం, మద్యపానము సేవించడం, ఎక్కువగా గర్భ నిరోధక మాత్రలు మింగడం వల్ల, కొన్నిరకాల ఇన్ఫెక్షన్ వల్ల, వ్యాధినిరోధక శక్తి చాలా తక్కువగా ఉండటం వల్ల, కొన్ని జన్యు సంబంధ కారణాల వల్ల, ఊభకాయం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. అనంతరం నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైద్యులు డాక్టర్ సోని, డాక్టర్ హార్శిత డాక్టర్ హిమబిందు, డాక్టర్ శివాని, డాక్టర్ విక్రాంత్, డాక్టర్ ఆశీఫ్, టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి, హెడ్ నర్స్ గోవిందమ్మా, స్టాఫ్ నర్సెస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శనగ యంత్రాన్ని పరిశీలించిన వ్యవసాయాధికారి

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



మండలంలోని రంపతాడు మరియు మొయిళ్ల కాల్వ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి జి.పి.ఓబులేసు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ శనగ పంట కోత దశలో ఉన్నందున కూలీల ఖర్చు తగ్గించుకొని శనగ కోత యంత్రాన్ని ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు అశోక్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తికి ఆర్థిక సాయం

సిద్దవటం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



సిద్దవటం ఎగువపేట ఎస్సీ కాలనీలో నివాసమున్న సంగటి వెంకయ్య(80) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఉమ్మడి కడప జిల్లా జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ వెంటనే స్పందించి జనసేన పార్టీ కార్యకర్తలతో వారి కుటుంబ సభ్యులకు మంగళవారం ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నేత షేక్ మహబూబ్‌బాషా మాట్లాడుతూ అనారోగ్యాలతో మృతి చెందిన సంగటి వెంకటయ్య కుటుంబానికి ఆర్థికంగా ఆదుకుంటూ వారి కుటుంబానికి మనోధైర్యం కృష్ణ ఆధ్వర్యంలో తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్య పూజేశ్వర తల నీలాల వేలం పాట వాయిదా

సిద్దవటం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన సిద్దవటం రంగనాథ స్వామి గుడిలో మంగళవారం నిత్య పూజేశ్వర స్వామి తలనీలాల వేలం పాట వాయిదా పడింది. ఈ సందర్భంగా దేవస్థానం పాట రూ.3లక్షలతో ప్రారంభించామని వేలం పాటలో 20 మంది సభ్యులు పాల్గొన్నారు. జ్యోతి శివారెడ్డి, విజయభాస్కర్, రామకృష్ణ, సుబ్బారెడ్డి, మురళీ 5 మంది దరావత్తు ప్రకారం మనిషికి రూ.లక్ష చొప్పున డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొన్నారు. వేలం పాటలో ఎలాంటి ఘటనలు జరగకుండా ఎస్సై శివప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్‌రావు, ఏఎస్సై బాబయ్య, ఎండోమెంట్ సిబ్బంది చంద్ర, జ్యోతి, సుబ్బారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సిద్దవటం సమస్యలు ఇన్‌ఛార్జి మంత్రి దృష్టికి

సిద్దవటం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



సిద్దవటం మండల సమస్యలపై జిల్లా ఇన్‌ఛార్జి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్లినట్లు పంచాయతీరాజ్ రాష్ట్ర కమిటీ ఆర్గనైజర్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య తెలిపారు. కడప ఆర్‌అండ్‌బీలో మంగళవారం సాయంత్రం జిల్లా ఇన్‌ఛార్జి రాష్ట్ర బీసీ సంక్షేమశాఖామంత్రి సవితను పంచాయతీరాజ్ రాష్ట్ర కమిటీ ఆర్గనైజర్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య కలిశారు. ఈ సందర్భంగా బీసీ సామాజిక వర్గాలకు చెందిన పలు కుల వృత్తుల కుటుంబాలకు, బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో రహదారులకు కృషి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.

## బహుమతులు గెలుపొందిన శ్రీనలంద



సిద్దవటం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

స్థానిక నలంద ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల పోటీలలో బహుమతులు సాధించారని పాఠశాల ఇన్‌ఛార్జి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బాబు తెలిపారు. వీరు మాట్లాడుతూ ఫిబ్రవరి 1, 2 తేదీలలో కడపలో బాలోత్సవం రెండో పిల్లల పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన లఘు నాటిక సీనియర్ బృందంలో ద్వితీయ బహుమతి, కోలాటంలో ద్వితీయ సబ్ జూనియర్స్‌లో ప్రథమ, బహుమతులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యాశాఖాధికారి పద్మజ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఈ విజయాలను సాధించుటకు కృషి చేసిన ఉపాధ్యాయులకు, అలాగే ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బీనా, శివ, దేవిక, లలిత, సునీల్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పంటలు పరిశీలన



పెండ్లిమర్రి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

మండలంలోని చెన్నమరాజుపల్లి మరియు పగడాలపల్లి గ్రామం మరియు నాగపల్లి గ్రామాల్లోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల పంట పొలాలను రిటైర్డ్ ఏ గ్రేడ్ ఐఏఎస్ అధికారి డీవీ రాయుడు, ఆర్‌వైఎస్ఎస్ సీనియర్ అడ్వైజర్, రైతు సాధికార సంస్థ తిమాటిక్ లీడ్ రాము, రాజేష్ జూన్‌లు పరిశీలించారు. 4వేల మంది ప్రకృతి వ్యవసాయం చేయాలని ఆయన చెప్పడం జరిగింది. ప్రతి రైతు వ్యవసాయం చేసే విధంగా చూడాలని సిబ్బందికి తెలిపారు. తిమేటిక్ టీం నుంచి రాము, రాజేష్, జాన్ వీరులు పంటలను పరిశీలించి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ హాజరయ్యారు.

## నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

బద్వేలు అర్బన్ , ఫిబ్రవరి 4 , ప్రభాతవార్త:



వాహనదారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ అన్నారు. తన సిబ్బందితో కలిసి కలియతిరుగుతూ వాహనాల తనిఖీ చేపట్టారు. తాము చేపట్టిన చర్యల కారణంగా ఇప్పటికే చాలామంది వాహనదారులలో మార్పు వచ్చిందని, తద్వారా ట్రాఫిక్ సమస్యపై అవగాహన కలిగి నిబంధనలు పాటిస్తున్నారు. అంతేగాక మైనర్‌లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. కావున వాహనదారులు పోలీసు నిబంధనలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి మంత్రిని కలిసిన విజయమ్మ

బద్వేలు,ఫిబ్రవరి4 ప్రభాతవార్త :

ఇన్‌చార్జి మంత్రి సబిత కడపకు రావడంతో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ నాయకులు రితేష్‌రెడ్డి, ఎల్ఎస్పీ డ్యామ్ చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి, బీజేపీ నాయకులు బొజ్జారోశన్నలు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం బద్వేలు ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమం, అభివృద్ధికోసం పాటు పడుతున్నారని, నాయకులు, కార్యకర్తలు ప్రజలలోకి తీసుకెళ్లాలని ఆమె తెలిపారు. బద్వేలులోని పలు సమస్యలను విజయమ్మ, రితేష్‌లు మంత్రి సబితకు వివరించారు.



## ముందస్తు పరీక్షల ద్వారా క్యాన్సర్ ను నివారించవచ్చు




ప్రొద్దుటూరు అర్బన్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

టీవీ రోడ్ లోని ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినం సందర్భంగా పట్టణంలోని లేపాక్షి డిగ్రీ కాలేజీ యందు క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, రకాలు వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్త లను డాక్టర్ శివప్రసాదరెడ్డి అవగాహన కల్పించారు. ఆరోగ్య కరమైన జీవన శైలి, ముందస్తు పరీక్షల ద్వారా క్యాన్సర్‌ని నివారించివచ్చు అన్నారు. వీడియో ద్వారా క్యాన్సర్ లక్షణాల గురించి అవగాహన కల్పించారు. క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం అన్నారు. ఇంటి వద్దకు వచ్చే ఆరోగ్య కార్యకర్తలకు సహరించి సరియినా సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ రామ చంద్రారెడ్డి, సిఓ ఎంవి సుబ్బారెడ్డి, కళాశాల బాలికలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఆశాల సమస్యలు పరిష్కరించాలి




పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

జిల్లాలో ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధం పోరాటాలకు ఆకర్షితులై సిఐటియు నుండి ఏఐటీయూసీలోకి పెద్ద ఎత్తున ఆశా కార్యకర్తలు చేరడం హర్షించదగ్గ విషయమని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ అన్నారు. పోరుమామిళ్ల మండలం టేకురుపేట ఆశా కార్యకర్తలను మంగళవారం ఏఐటీయూసీ లోనికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా గుంటి వేణుగోపాల్ మాట్లాడుతూ ఆశాల కనీస వేతనం ఉద్యోగ భద్రత మెడికలు ఉద్యోగులుగా గుర్తింపు కొరకు నిరంతరం ఏఐటీయూసీ ఆశా వర్కర్స్ యూనియన్ పనిచేస్తుందని అన్నారు కూటమి ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆశాలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, అక్రమ బదిలీలు ఆపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు పెన్షన్ వేతనంలో సగం ఇవ్వాలని, సాధారణ సెలవులు మెటర్నటీ సెలవులు ఇవ్వాలని ఏఎన్ఎం ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. అధ్యక్షులుగా ఖత్తి జాబేగం, కార్యదర్శిగా రిజ్వానా, ఉపాధ్యక్షులుగా చిన్నమ్మ, సహాయ కార్యదర్శిగా వీరాంజనమ్మ, కోశాధికారిగా మాబుచాను లను ఎన్నుకోవడం జరిగినది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ పోరుమామిళ్ల వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్, మండల కార్యదర్శి సఫా, మండల అధ్యక్షులు పిడుగు పీరయ్య, మండల నాయకులు చాన్ బాషా, పెద్ద ఎత్తున ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రస్తా స్థలములో అక్రమ నిర్మాణాలను తొలగించాలి

బద్వేలు, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త




మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 967లొ రస్తాకు కేటాయించిన స్థలంలో వెలసివున్న నిర్మాణాలను తొలగించాలని సిపిఐ ఎంఎల్ నాయకులు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం సంబంధిత ప్రాంతంలో ఆ పార్టీ నాయకులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలను సహించేది లేదని, ఎంతటి వారైనా ఉపేక్షించబోమని పలుకుతున్న రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు 967 సర్వే నెంబర్ లో జరిగిన ఆక్రమణ కనపడక పోవడం విచారకరమన్నారు. అత్యంత విలువైన రస్తా ఆక్రమణలో రెవెన్యూ అధికారుల పాత్ర పై, సంబంధిత నిర్మాణాలకు డోర్ నెంబర్లు ఇవ్వడంలో మున్సిపల్ అధికారుల పాత్ర పై ఉన్నత స్థాయి విచారణ జరిపి తక్షణమే ఈ ఆక్రమణలను తొలగించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చంద్రమోహన్ రాజు, జకరయ్య, నియోజకవర్గ నాయకులు రామరాజు, చెన్నయ్య, లూకయ్య పాండు, శాంసన్, ఈశ్వర్ శివరాం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో విద్యుత్తు సమస్య పరిష్కారం

కలికిరి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో విద్యుత్తు సమస్య పరిష్కారం అయ్యింది. కలికిరి మండలం మర్రికుంటపల్లె పంచాయతీ పాత హరిజనవాడలో విద్యుత్తు లైన్లతో రాకపోకలకు, ప్రజలకు ఇబ్బందిగా ఉండేది. ఈ సమస్యను మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పీలేరు ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో స్పందించిన ఎమ్మెల్యే ట్రాన్స్‌కో ఏఈ ముజీబర్ రెహమాన్‌కు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో ఏఈ స్పందించి ముందు విద్యుత్తు ఫోల్ అమర్చి విద్యుత్తు లైన్ లాగడంతో పాత హరిజనవాడలో సమస్య పరిష్కారం అయ్యింది. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ గోపీ, స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి గిరి, ఉపసర్పంచ్ నాగమణమ్మ, పంచాయతీ వార్డు మెంబర్ ఎ.శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. విద్యుత్తు సమస్యను పరిష్కరించడంతో గ్రామస్థులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

## కత్తితో వ్యక్తిపై దాడిచేసిన ఆటోడ్రైవర్

బద్వేలు,ఫిబ్రవరి4 ప్రభాతవార్త :

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఖాజారసూల్‌పై ఆటోడ్రైవర్ కత్తితో దాడిచేశాడు. వెంటనే ఖాజా రసూల్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆటో డ్రైవర్, ఖాజా రసూల్ మధ్య చిన్న పాటి మాట వచ్చి అది పెద్దది కావడంతో ఆటోడ్రైవర్ ఖాజారసూల్ పై కత్తితో దాడి చేయడంతో చుట్టుపక్కల వారు భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులు ఖాజా రసూల్‌ను ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. ఈ విషయం పోలీసులకు తెలియడంతో సంఘటనా స్థలానికి చేరుకునివిచారణ చేసినట్లు తెలిపారు.



**IN THE COURT OF HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT: HYDERABAD.**
**IA No. 673 OF 2024**
**IN**
**SA No.43 OF 2019**

BETWEEN:
**Sri Gaunuthala Subrahmanyam**
**...Petitioner/Applicant**
And
**The State Bank of India**, Rep. by its Authorized officer & Another
**...Respondents/Respondents**
**To: Respondents No.2**
**Sri. Akki Reddy Subbaressy,**
Aged About : Major,
R/o. D.No. 10-478/5 & 478/6,
Vasavi Nagar, 10th Ward,
Railway Kodur, Cuddapah District,
Andhra Pradesh - 516 101.

It is informed to you that my client above named applicant filed the above IA No. 673 OF 2024 INSA No. 43 of 2019 before the Hon'ble Debt's Recovery Tribunal – II, Hyderabad against you and the same was posted on **26.02.2025** and the Hon'bleTribunal directed to serve the notice to you. This is for your information and notice for your appearance. If you do not appear on that day i.e., 26.02.2025 the matter will be decided on merits.
Hence this Notice

**D. RAGHAVULU**
**ADVOCATE**
# H.No. 2-19-55/1, Plot No. 107, Road No. 1, Street No. 8, Kalyanapuri, Uppal, HYDERABAD 500013. **CELL 9247362430**
**E-Mail: raghavuluadvocate@gmail.com**

## పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

**లక్కిరెడ్డిపల్లి : ఫిబ్రవరి 04 ప్రభాతవార్త**



మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో విద్యార్థినికి రూ 13000 ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు షఫీ నాయక్, కేంద్ర కమిటీ సభ్యులు వై.ప్రసాద్ యాదవ్, చేర్మెన్ బాల సుబ్రహ్మణ్యం, కో చేర్మెన్ శివశంకర్‌రెడ్డి, డైరెక్టర్ రాజారెడ్డి, మానవతా సభ్యులతో కలిసి అప్పకొండయ్యగారిపల్లి పంచాయతీ హరిజనవాడ విద్యార్థినికి ఆమె తల్లి ఫీజు కట్టలేని పరిస్థితి మనవతా సంస్థ దృష్టికి రాగా వెంటనే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రూ 13000 విద్యార్థినికి ఇచ్చారు. అలాగే ప్రతీ సంవత్సరం ఫీజు కోసం దాతల సహకారంతో మనవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎక్కడైనా లక్కిరెడ్డిపల్లిలో ఫీజు కట్టలేని పేద విద్యార్థులు ఉన్నట్లు మనవతా సంస్థకు తెలిపితే వారికి తప్పకుండా ఆర్థిక సహాయం అందిస్తామని మనవతా సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనవతా కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## పొలానికి దారి లేదన్న మనస్థాపంతో రైతు ఆత్మహత్య

**మదనపల్లి క్రైమ్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త.**



పొలముకు దారి లేదన్న మనస్థాపంతో ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం మదనపల్లి మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రూరల్ మండలం పొన్నేటి పాలెం పంచాయితీ, పిచ్చలవారిపల్లికి చెందిన రైతు వెంకటప్ప కుమారుడు నరసింహులు(60) కి ఊరికి సమీపంలో వ్యవసాయ పొలం ఉంది. ఇతనికి భార్య రెడ్డమ్మ, కుమార్తె రమణమ్మ, కుమారులు మోహన్ బాబు, అనిల్ కుమార్‌లు ఉన్నారు. ఈ కుటుంబం వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. నరసింహులు పొలముకు దారి సమస్య ఇబ్బంది పెడుతోంది. పొలముకు వెళ్లాలంటే అదే గ్రామానికి చెందిన రెడ్డప్ప పొలంలో నుంచి వెళ్లాల్సి ఉంది. అయితే రెడ్డప్ప పొలంలో వెళ్లడానికి అంగీకరించకపోవడంతో పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాడు. అధికారులు స్పందించక పోవడంతో మనస్థాపన చెందిన నరసింహులు మంగళవారం పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన గ్రామస్తులు తాలూకా పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సిఐ కళా వెంకటరమణ సిబ్బందితో వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహంను శవ పరీక్షల నిమిత్తం మదనపల్లి ఆసుపత్రికి తరలించారు. అయితే కుటుంబ సభ్యులు నరసింహులు మృతిపై అనుమానాలు వ్యక్తం చేయడంతో అనుమానస్పదం కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## ఎర్రచందనం దుంగలతో స్మగ్లర్ల అరెస్టు

**రాయచోటి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



సానిపాయి అటవీ పరిధిలో వీరబల్లి ఫారెస్టు బీటు పరిధిలో ఆరుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేయడంతో పాటు, 9 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. ఈ కార్యాచరణలో టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశకంలో ఆర్ఐ (ఆపరేషన్స్) కే. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ కేఎస్కే లింగాధర్ టీమ్ స్థానిక ఎఫ్బీఒ జి అనిల్ కుమార్‌తో కలసి సోమవారం కూంబింగ్ చేపట్టారు. వీరు ఆ ప్రాంతంలోని ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటూ వెళుతూ మంగళవారం ఉదయం వీరబల్లి మండలం జరికోన వద్దకు చేరుకున్నారు. అక్కడ కొంత మంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వారిలో కొందరు పారిపోగా ఆరుగురిని పట్టుకోగలిగామన్నారు. పట్టుబడిన వారు తమిళ నాడు రాష్ట్రానికి చెందిన వారిన్నారు. వారిని అరెస్టు చేసి, దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ ఎండీ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సమావేశంలో డీఎస్పీలు వీ శ్రీనివాసరెడ్డి, ఎండీ షరీఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాధారణ సమావేశానికి చట్టబద్ధత లేదు

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**



జనవరి 31న జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశానికి చట్టబద్ధత లేదని తక్షణమే ఉన్నతాధికారులు ఆ సమావేశాలు రద్దు చేయాలని లేదంటే న్యాయ పోరాటం చేస్తామని మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్‌లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జనవరి 31వ తేదీన మున్సిపల్ సాధారణ సమావేశం, బడ్జెట్ సమావేశం నిర్వహించాల్సి వుండగా అజెండాలో పొందుపరిచిన అంశాలపై పలువురు కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఛైర్మన్ జనవరి 30వ తేదీన సమావేశం వాయిదా వేశామని తెలుపుతూ లేక ద్వారా అందరికీ సమాచారం అందించిన సంగతిని గుర్తు చేశారు. సమావేశం నిర్వహణ విషయంలో ఛైర్మన్ వాయిదా వేస్తే ఆ సమావేశం మళ్లీ నిర్వహించే అధికారం నిబంధనల ప్రకారం ఎవరికీ లేదని వివరించారు. కేవలం ఛైర్మన్ ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరైతేనే సమావేశాన్ని వైస్ ఛైర్మన్లు కానీ, ప్యానల్ కమిటీ ప్రకారం కానీ నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు. కావున ఈ సమావేశానికి చట్టబద్ధత లేదని, ఈ సమావేశం రద్దు చేయాలని కలెక్టర్, ఉన్నతాధికారులను లేఖ ద్వారా కోరామని, లేని పక్షంలో న్యాయ పోరాటం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ సి.ఎస్.ఖాజామోహిద్దీన్, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, జయంతి, సత్యం, పిట్టా బాబాజీ, సుబ్బారెడ్డి, పాతకోట మునివంశీధర్ రెడ్డి, వైసీపీ పట్టణాధ్యక్షులు, 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం

**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 తరపున క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గైనకాలజీ విభాగానికి చెందిన డాక్టర్ జ్యోతి పాల్గొని విద్యార్థినులకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. మారిన జీవన శైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్ల వలన పురుషులు, మహిళలు అనే లింగ భేదం లేకుండా క్యాన్సర్ కు గురి అవుతున్నారు అని తెలిపారు. కణాల పెరుగుదలలో నియంత్రణ లేకుండా పెరిగి కణతులను ఏర్పరిచి ప్రమాదకరమైన క్యాన్సర్‌గా మారుతున్నదని, శరీరంలోని ఏ అవయవంకైనా క్యాన్సర్ రావచ్చు అని తెలిపారు. చర్మం, శ్వాస, జీర్ణ, జనన వ్యవస్థలలోని ఉపకళాకణాలు, దేహంలోని వివిధ గ్రంధులలో కూడా క్యాన్సర్ రావచ్చన్నారు. క్యాన్సర్ ను కార్సినోమా, సార్కోమా, లుకేమియా, లింఫోమా రకాలుగా విభజించవచ్చు అన్నారు. గర్భాశయము క్యాన్సర్‌ను వ్యాక్సిన్ వేయించుకోవడం వలన నియంత్రించవచ్చు అని తెలియజేశారు. రొమ్ము క్యాన్సర్ ను ఎలా గుర్తించవచ్చు అని అవగాహన కల్పించారు. ఏ అవయవములకు క్యాన్సర్ రావచ్చు వాటి లక్షణాలను సోదాహరణంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్. బి.శ్రీనివాసులు, డాక్టర్ సి. బాల నారాయణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్.యు. శ్రీనిత, ఎన్ శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ కె.విజయలక్ష్మి, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



## మునక్కాయలపల్లిలో రహదారి ఆక్రమించి పనులు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త**



రాజంపేట పట్టణం మునక్కాయలపల్లి లో రహదారిని ఆక్రమించి శాశ్వత నిర్మాణ పనులు చేపడుతున్నారని గ్రామస్తులు మంగళవారం రాజంపేట తాసిల్దార్ పీర్ మున్నీని కలిసి ఫిర్యాదు చేశారు. గ్రామస్తులకు పొలాలకు వెళ్లే దారి అని పేర్కొన్నారు. అయితే సొంతంగా ఓ వ్యక్తి ఈ రహదారిని ఆక్రమించి గేటు నిర్మాణాన్ని చేపడుతున్నారని దీనివల్ల పొలాలకు వెళ్లాలంటే రైతులకు ఇబ్బందిగా ఉంటుందని తాసిల్దార్ కు వివరించారు. వీఆర్వోకు స్వయంగా చూపించినా పట్టించుకోలేదని దీనివల్ల పనులు జరుగుతున్నాయని ఫిర్యాదులు పేర్కొన్నారు. ఈ మేరకు ఫిర్యాదును జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ కు గ్రామస్తులు పంపారు. గ్రామ కంఠంలో పనులు జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం పట్ల వారు అసంతృప్తి చేశారు.

## విద్యార్థి దశ నుండే నాణ్యత ప్రమాణాలపై అవగాహన పెంచుకోవాలి

**మూలకలచెరువు ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**



విద్యార్థి దశ నుండే నాణ్యత ప్రమాణాలపై అవగాహన పెంచుకోవాలి ప్రధానోపాధ్యాయులు నాగమోహన్ రెడ్డి పేర్కొన్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (భారతీయ ప్రమాణాల సంస్థ) విజయవాడ వారి ఆధ్వర్యంలో బురకాయలుకోట జడ్పీ హైస్కూల్ లో స్టాండర్డ్స్ క్లబ్ ను ఏర్పాటు చేశారు. కొనుగోలు చేసే ప్రతి వస్తువు, ఆహార పదార్థాలు మొదలైన వాటిని ఎలా ఎంపిక చేసుకోవాలి వాటిలో ఉన్న నాణ్యత, ప్రమాణాల గురించి తెలుసుకోవడానికి ఈ క్లబ్ ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయులు అన్నారు.ఇందులో భాగంగా విద్యార్థులకు భారత ఆర్థిక వ్యవస్థలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ యొక్క ప్రాముఖ్యత గురించి క్విజ్ పోటీ నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు నగదు, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేశారు. ప్రథమ బహుమతి రూ.1000, ద్వితీయ బహుమతి రూ.750, తృతీయ బహుమతి రూ.500, చొప్పున అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ మెంటర్ రెడ్డి రాధ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు పూర్తిస్థాయిలో అరికట్టాలి

**ములకలచెరువు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**



ములకలచెరువు సర్కిల్ పరిధిలో నేరాలు పూర్తిస్థాయిలో అరికట్టాలని మొలకలచెరువు సీఐ లక్ష్మన్న సూచించారు. ములకలచెరువు సర్కిల్ కార్యాలయంలో మంగళవారం సీఐ లక్ష్మన్న సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల ఎస్సైలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాలలో అమాయక ప్రజలు ఆన్లైన్ మోసాలు, చీటింగ్ లతో మోసపోతున్నారని, దొంగతనాలు, కోడి పందాలు, పేకాట నియంత్రించాలని గ్రామాలలో ప్రజలకు అవగాహన కలిగించి నేరాలు నియంత్రణకు కృషి చేయాలని సీఐ, ఎస్సైలకు ఆదేశించారు. గ్రామాల ఘర్షణలు, రోడ్డు ప్రమాదంలో జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నరసింహుడు, రవికుమార్, లోకేశ్వర్రెడ్డి, రమణ పాల్గొన్నారు.

## మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం

**వేంపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**



వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందామని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గండి రోడ్డులోని వైయస్సార్సీపీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీలో ఉన్న 47 మంది క్రియాశీలక సభ్యులతో మండల నూతన కమిటీ ఏర్పాటు చేశారని తెలిపారు. పదవులు అలంకరించిన వారందరూ పార్టీ కోసం సమిష్టిగా కృషి చేయాలన్నారు. పదవులు అనేవి చిన్నవి పెద్దవి అని తేడా లేకుండా కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షులు మునీర్ భాష, రవిశంకర్‌గౌడ్ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం రూ 6.64 లక్షలు

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**



తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి మూడు మాసాల ఆలయ హుండీ ద్వారా రూ 6,64,916 లక్షల ఆదాయం సమకూరినట్లు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శశి కుమార్, ఈవో మునిరాజాలు విలేకరులకు తెలిపారు. మంగళవారం మండల టిడిపి అధ్యక్షుడు ఉత్తమ రెడ్డి ఆధ్వర్యంలో మల్లయ్య కొండ మహా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ హుండీ ఆదాయాన్ని తాత్కాలిక కార్య నిర్వాహక కమిటీ సభ్యులు లెక్కించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్వదినం సందర్భంగా మహా శివుని బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విషయమై కొండపై ఉత్సవానికి హాజరయ్యే భక్తజనకోటికి సౌకర్యాలు ఏర్పాటులో అన్ని శాఖల అధికారుల సహకారంతో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కమిటీ సభ్యులు బేరి శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి, చెరువు సంఘం అధ్యక్షులు రామలింగారెడ్డి, సామిరెడ్డి, కుమార్ నాయుడు, శ్రీనివాసులు, శివన్న, కోసువారి పల్లి కేశవరెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మణి, మ్యూజికల్ శివ, రాజంపేట పార్లమెంట్ బిసి నాయకుడు సోమశేఖర్, టిడిపి నాయకులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం

**ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

యువత మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ప్రొద్దుటూరు డి.ఎ స్.పి పి.భావన సూచించారు. జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని శ్రీ రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం యాంటి డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి.భావన మాట్లాడుతూ సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, అంతేగాక చిన్నచిన్న పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, కూలీలు వీటికి అలవాటు పడి కుటుంబాలు కూడా చిన్నాభిన్నం అయ్యే పరిస్థితులు దాపరిస్తున్నాయన్నారు. తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని కలలుగన్న వారి కలలను కల్లలుగా చేస్తున్నారని, మత్తు పదార్థాల సేవనం వల్ల మైండ్ తో పాటు, విచక్షణా శక్తిని కోల్పోతున్నారని, సామాజిక ,మానసిక, శారీరక, అనారోగ్యాలు, ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతూ సమాజం నుండి దూరమవుతున్నారన్నారు. పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా యువత కీలకమని, ఎవరూ మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదన్నారు.



## క్యాన్సర్ దినోత్సవ అవగాహన ర్యాలీ




**రామసముద్రం పిబ్రవరి 4 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో మంగళవారం డాక్టర్ లీలా ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన ర్యాలీ ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వచ్చి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లీలా మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని క్యాన్సర్ మహమ్మారి లక్షణాలను ముందుగా గుర్తించి వైద్యుల సూచనలతో సకాలంలో ట్రీట్మెంట్ తీసుకుంటే ప్రాణాపాయ పరిస్థితుల నుంచి బయటపడొచ్చునిఅన్నారు. క్యాన్సర్‌కు మూల కారణాలైన మత్తు పదార్థాలు,సిగరెట్ స్మోకింగ్, మద్యపానం లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరగడం ఆందోళనకరమైన విషయం అన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పిస్తున్నదన్నారు. ప్రజలు కూడా ప్రతినిత్యం కొంత సమయం ఆరోగ్యం పై దృష్టి సారించి వ్యాయామం దినచర్యగా ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుండి సురక్ష




**మైదుకూరు, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మరియు ఆర్ఆర్సి ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గైనకాలజిస్ట్ డాక్టర్ లలిత మాట్లాడుతూ క్యాన్సర్ కణాలను ముందస్తుగా గుర్తించినట్లయితే పూర్తిగా బయటపడవచ్చని ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, సురక్షితం కాని బహు లైంగిక సంబంధాలు కలిగి ఉండటం చిన్న వయసులో గర్భం దాల్చటం, ఎక్కువసార్లు గర్భం దాల్చడం, తల్లిపాలు తక్కువగా ఇవ్వటం, తల్లిపాలు ఇవ్వకపోవడం, గర్భనిరోధక మాత్రలు వాడటం, ధూమపానం, పొగాకు ఉత్పత్తులను నమలటం, మద్యం సేవించడం, ఉన్నట్టుండి బరువు తగ్గటం వంటి లక్షణాలు కనిపిస్తే డాక్టర్‌ని సంప్రదించి తగిన పరీక్షల ద్వారా క్యాన్సర్‌ను నిర్ధారించుకోవాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు మరియు అధ్యాపకుల సందేహాలకు డాక్టర్ లలిత, ఐ.సి.టి.సి కౌన్సిలర్ ఎం.వి ప్రసాద్ అడోలిసెంట్ కౌన్సిలర్ సుబ్రహ్మణ్యం, సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. మెడికల్ ప్రసాద్ రక్తదానం అపోహల పైన,అనురాధ లక్ష్మి, మహిళా విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి వి కృష్ణారెడ్డి ఆర్ఆర్సి కోఆర్డినేటర్ అయ్యవారి రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆనంద్ రెడ్డి మరియు భాషా, కళాశాల జంతు శాస్త్ర అధ్యాపకులు నరసింహరావు, వైస్ ప్రిన్సిపాల్ సుభాన్ సాహెబ్,రాధా రామ్, అనురాధ లక్ష్మి ,నవనీశ్వర్ రెడ్డి,రామేశ్వర్ రెడ్డి సుబ్బరాయుడు,చిన్న రాయుడు,శ్రీనివాసులు తదితర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సి, ఎస్టిలకు ద్రోహం చేస్తే ప్రభుత్వాన్ని కూల్చివేస్తాం



**మదనపల్లె, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి ఎస్సి, ఎస్టిలకు ద్రోహంచేస్తే రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని కూల్చివేస్తామని వీసికే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ హెచ్చరించారు. మంగళవారం బెంగుళూరు రోడ్డులోని అంబేద్కర్ సర్కిల్ వద్ద దళిత దీక్ష పేరుతో వీసికే పార్టీ, భారతీయ అంబేద్కర్ సేన సంయుక్తంగా నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి, ఎస్టిలు కాంగ్రెస్‌కు సాంప్రదాయ ఓటు బ్యాంకుగా ఉండేవారన్నారు. 2019 ఎన్నికల్లో వైకాపాకు ఓట్లు వేయడంతో 29ఎస్సి, ఏడు ఎస్టి నియోజకవర్గాల్లో గెలుపొందిందన్నారు. జగన్ ప్రభుత్వం ఎస్సిలకు ద్రోహం చేయడంతో 2024 ఎన్నికల్లో ఓడించడం జరిగిందన్నారు. అదే తరహాలోనే కూటమి ప్రభుత్వం ఎస్సిలకు అన్యాయం చేస్తే కూల్చివేయడం జరుగుతుందన్నారు. కర్నూల్‌లో బీసీ దీక్ష, గుంటూరులో మైనార్టీ దీక్ష, విశాఖపట్టణంలో కాపుదీక్ష పూర్తి చేసి బడ్జెట్ సమావేశాలు సందర్భంగా విజయవాడలో పెద్దఎత్తున నిరసన సభ నిర్వహిస్తామన్నారు. దళితదీక్షకు వైకాపా నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీరుగట్టు రమణ, చాట్ల బయన్న, పల్లం తాతయ్య, పీడ్‌బాషా, రెడ్డప్ప, తలారి క్రిష్ణ, కళ్యాణ్, రాజేష్ పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల పనితీరు బేష్

**మదనపల్లె, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**



సచివాలయ ఉద్యోగుల పనితీరు బేషరతుగా ఉందని ఎంపిడిఓ తాజ్ మస్రూర్ తెలిపారు. మంగళవారం రూరల్ మండలంలోని కురవంక గ్రామ సచివాలయాన్ని ఎంపిడిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. సర్పంచ్ పసుపులేటి చలపతి గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజా అవసరాల మేరకు చేపడుతున్న పనుల పట్ల ఆయన అభినందించారు. కురవంక నుంచి రెడ్డిస్‌కాలనీలోకి వెళ్ళే మార్గంలో చేపడుతున్న బ్రిడ్జి పనులు పట్ల కూడా ఎంపిడిఓ అభినందించారు. గ్రామాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా గ్రామంలో తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణకు సచివాలయ ఉద్యోగులు చొరవ చూపాలన్నారు. సెక్రటరీ షబానా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

## అదనపు మద్యంషాపుపై అవగాహన సదస్సు

**నిమ్మనపల్లె, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

ప్రభుత్వం నూతనంగా నిమ్మనపల్లె మండలంలో కల్లుగీత కార్మికులకు (ఈడిగ)లకు ఓ మద్యం షాపు 50శాతం రాయితీలో ఏర్పాటు చేసినట్లు ఎక్సైజ్ సిఐ భీమలింగ తెలిపారు. స్థానిక బస్టాండు ప్రాంతంలో మంగళవారం ఈ తెగకు చెందిన వారికి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5లోపు డిపాజిట్ చెల్లించాలని, 7వ తేదీన లక్కిడ్రా తీయడం జరుగుతుందన్నారు. ఇతనితో పాటు హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



## సమైక్యతకు మతసామరస్యానికి ప్రతీక ఉరుసు



**చిన్నమండెం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

సమైక్యతకు, మతసామర స్యానికి ప్రతీక చిన్నమండెం ఉరుసు అని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం చిన్నమండెంలోని హజరత్ షా అలీ గంజే షాహీద్ బాబా రాహమతుల్లా అలైహి దర్గా యందు జరిగిన ఉరుసులో మైనారిటీ నాయకులు, సోదరులతో కలసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కడప పెద్ద దర్గా పీఠాధిపతి సయ్యద్ షా ఆరీఫుల్లా హుసేనీ దగ్గర శ్రీకాంత్‌రెడ్డి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, మత సామరస్యం వెల్లి విరియాలని ఆయన ఆకాంక్షించారు. భక్తి శ్రద్ధలతో ఉరుసు కార్యక్రమాలను నిర్వహిస్తున్న దర్గా కమిటీకి, పెద్దలను శ్రీకాంత్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో చిన్నమండెం వైస్ ఎంపిపి ఎజాస్ అలీ ఖాన్, సర్పంచ్ నజీర్ అహమ్మద్, షారుల్లా, మహమ్మద్‌ఖాన్, కోఆప్షన్ గౌస్‌సాబ్, మండల జెసిఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప, బురాన్ ఖాన్, యేహియా ఖాన్,సజ్జాద్, అజ్రూ, జహీర్, సాదిక్, ఖదీర్,సిబక తుల్లా ఖాన్, నాసర్ తదితరులు పాల్గొన్నారు.

## గంధం సందర్బంగా ప్రత్యేక ప్రార్థనలు



**చిన్నమండం ఫిబ్రవరి4 ప్రభాతవార్త:**

చిన్నమండెం కస్పాలో వెలసిన హజరత్ షా అలీ గంజే షహిద్ బాబా రహమతుల్లా అలైహి గంధం కార్యక్రమంలో దర్గా కమిటీ ఆహ్వానం మేరకు సోమవారం రాత్రి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు గంధం వేడుకల్లో కడప పెద్దదర్గా పీఠాధిపతి అరీఫుల్లా హుసేనీతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి పీఠాధిపతిచే ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో చిన్నమండెం మండలం తెలుగు యువత అధ్యక్షుడు తౌహీద్ ఖాన్, రాంప్రసాద్ నాయుడు, బాలచంద్ర యాదవ్, మయాన ఇర్షాద్‌ఖాన్. సైపుల్ల ఖాన్.రైస్ మిల్ శంకర. తంజీర్‌ఖాన్. వాజీద్ ఖాన్. రంతుల్లాఖాన్. తాజుద్దీన్‌ఖాన్. షాబుద్దీన్. బాబు. సిద్దయ్య. సాదిక్. ఫరూక్. బర్కత్. బాబ్జాన్. ఫయాజ్. ఫయాజ్‌ఖాన్. జవాద్‌ఖాన్. జావీద్, తదితరులు పాల్గొన్నారు.

## జయప్రదం చేయండి

**బద్వేల్ అర్బన్ ,ఫిబ్రవరి 4, ప్రభాత వార్త**



ఈ నెల 7వ తేదీ హైదరాబాదులో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే లక్ష డబ్బులు వేయి గొంతుకల కార్యక్రమాన్ని మాదిగలందరూ పాల్గొని విజయవంతం చేయాలని బద్వేల్ దళిత ప్రజాసంఘాల నాయకులు కోరారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఏ,బి,సి వర్గీకరణలో మాదిగలకు న్యాయం జరగాలంటే మందకృష్ణ మాదిగ పోరాటంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. మందకృష్ణ 30 ఏళ్ల పాటు తన జాతికి న్యాయం జరిగే లాగున అనేక పోరాటాలు చేశారని ఆయన ఆశయాలు కొనసాగి మాదిగలకు న్యాయం జరగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు శిఖామణి, సీనియర్ దళిత నాయకులు పిచ్చయ్య, కేశవయ్య, చంద్రాయుడు పాల్గొన్నారు.

## విదేశీ బీమా కంపెనీలు దేశ భద్రతకు ముప్పు



**కడప ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

విదేశీ కంపెనీలు దేశ భద్రతకు, ప్రజల సమాచార గోప్యతకు ముప్పు అని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి అన్నారు. దేశవ్యాప్త పిలుపుమేరకు డివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక డివిజనల్ కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కేంద్ర బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన మేరకు బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని 74 శాతం నుంచి 100 శాతానికి పెంచడం తగదన్నారు. ఎల్ఐసి ఏజెంట్లతో, పెన్షనర్లతో కలిసి నిర్వహించిన నిరసన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశీ ఇన్సూరెన్స్ కంపెనీలను నేరుగా ఆహ్వానించడంతో బీమారంగానికి, పాలసీదారులకు మేలు చేయదని తెలిపారు. పార్లమెంటులో ఎఫ్డిఐని పెంచుతూ బీమ చట్ట సవరణ బిల్లు తీసుకువస్తే సమ్మెకైనా వెనుకాడబోమని హెచ్చరించారు. అలాగే పాలసీ ప్రీమియంల మీద కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ల నేతలు సుధీకర్, నిత్యానందరెడ్డి, అక్బర్ బాషా, వసుప్రద, వారిజాతమ్మ, రత్నకిషోర్, జె.రఘు శ్రీనివాస్ కుమార్, జయచంద్ర, అప్పయ్య, చిన్నయ్య, శ్రీనివాససులు, యల్లయ్య ఉద్యోగులు, పెన్షనర్లు, ఏజెంట్లు పాల్గొన్నారు.

## పంట పొలాలపై ఏనుగుల బీభీత్సవం

**సుండుపల్లి, పిబ్రవరి04, ప్రభాతవార్త :**

మండలంలోని ముడుంపాడు గ్రామం నగిరిలో నివాసముంటున్న గురిగింజకుంట వెంకటరమణనాయుడు మామిడి తోటలో ఏనుగులు ప్రవేశించి టెంకాయ చెట్లను 15, 1ఎకరా వులవ పంట కాళ్ళతో తొక్కి మరియు ముద్దుస్వామి నాయుడు, జయరాం నాయుడు ఇరువురుకి సంబందించి టెంకాయ చెట్లు 8 చెట్లు, గెట్‌వాల్ నష్టపరచడం జరిగింది. దొరస్వామి నాయుడు, వెంకటమళ్లప్ప నాయుడు వరి పంట దాదాపు 0.75 సెంట్లు తొక్కి పెరికి వేయడం జరిగింది. వేలువేలు అప్పులు తెచ్చి వ్యవసాయం చేసుకొని అరకొర పంటలు వస్తున్న సమయంలో ఏనుగులు వచ్చి ఇలా చేయడంపై రైతులు లబోదిబో అంటున్నారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

## సుధాకర్‌రాజు మృతి బాధాకరం

**రైల్వేకోడూరు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

మండలానికి చెందిన పందేటివారిపల్లె గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు గుంటుమడుగు సుధాకర్ రాజు (76) మంగళవారం ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమైన విషయమని రైల్వేకోడూరు వైసీపీ సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. వైసిపి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే వాళ్ళల్లో సుధాకర్ రాజు మొదటి వారని ఆయన చేసిన సేవలు మరువరానివని ధ్వజారెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబాన్ని అన్నివేళలా వైసిపి పార్టీ తప్పక అండగా ఉంటుందని ఆయన కుటుంబ సభ్యులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఉపసర్పంచ్ తోట శివ సాయి, సర్పంచులు దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, ఉప్పరపల్లి సర్పంచ్ ఆనాల కవితా చెంగల్రెడ్డి, దార్ల చంద్రశేఖర్, రామకృష్ణ, అనంతరాజుపేట షఫి, శెట్టిగుంట షఫీ, రమేష్ వర్మ, కృష్ణారెడ్డి, రాజగోపాల్‌తో పాటు కోడూరు వైసీపీకి చెందిన ప్రముఖులు సంతాపాన్ని తెలియజేశారు.



# విద్యార్థులకు అనుకూలంగా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను చేపట్టండి

( అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు అనుగుణంగా పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి విద్యాశాఖాధికారులను ఆదేశించారు. మంగళవారం రాజంపేట ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన పాఠశాలల పునర్ వ్యవస్థీకరణపై రాజంపేట, నందలూరు మండల ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు, టీచర్లతో నిర్వహించిన సమావేశంకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ కారణంగా ఏ ఒక్క విద్యార్థీ నష్టపోకుండా భవిష్యత్తులో వారికి అనుకూలంగా ఉపయోగపడే విధంగా పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియను చేపట్టాలన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా, అందరికీ ఆమోదయోగ్యమైన పద్ధతిలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. విద్యార్థులు పాఠశాలకు చేసే రాకపోకలు, సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులకు ఎటువంటి నష్టం జరగకూడదని, అందుబాటులో ఉన్న భవనాలు, ఇతర మౌలిక వసతులు వృథా కాకుండా వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొనే విధంగా పునర్ వ్యవస్థీకరణను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రామాల వారిగా పాఠశాలల వివరాలను, విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య, పునర్ వ్యవస్థీకరణకు చేస్తున్న ప్రక్రియ తదితరాలలో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ నైది యాదేవి, డీఈఓ సుబ్రమణ్యం, డిప్యూటీ డిఈఓ శివప్రకాష్ రెడ్డి, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కాలనీలపై విచారణ - దళారుల్లో గుబులు

పీలేరు, ఫిబ్రవరి 04 ప్రభాతవార్తః



గత ప్రభుత్వ హయాంలో నవరత్నాలు పేరిట పీలేరు మండలంలో భారీ స్థాయిలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈక్రమంలో అప్పటి నాయకులు దళారుల అవతారమెత్తి అనర్హులకు పట్టాలు తీయించారు. ఇప్పటికి గృహ నిర్మాణ శాఖతో సంబంధం లేకుండా ఇల్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈపట్టాలు పంపిణీలో భారీస్థాయిలో అవకతవకలు, అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. గతంలో లబ్దిదారులు తమకు కేటాయించిన స్థలాలలో మరొకరు పాగా వేశారంటూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ధర్నాలు చేశారు. అక్రమార్కులకు అభయమిస్తూ దళారుల అవతారమెత్తిన నాయకులు నిర్మాణాలు చేసుకోండంటూ అక్రమంగా పట్టాలు పొందిన వారిని ప్రోత్సహిస్తూ వచ్చారు. ఈక్రమంలో ఎన్నికల కోడ్ అమలు లోకి రావడంతో వివాదం సర్దుమనిగింది.

### పీలేరు మండలంలో పట్టాలు పంపిణీ ఇలా...!

పీలేరు మండలంలో రికార్డు స్థాయిలో పేదల పేరిట రెవెన్యూశాఖ పట్టాలను జారీచేసింది. 5వేల పట్టాలు వరకు గృహ నిర్మాణ శాఖ ఆమోదం పొంది బిల్లులు వచ్చేవిధంగా మంజూరు చేసింది. అయితే మరో 5వేలు వరకు హౌసింగ్‌తో సంబంధం లేకుండా రెవెన్యూశాఖ పట్టాలు జారీచేసింది. ఇలా చేసిన స్థలాలు ఇప్పటికి ఖాళీగా ఉన్నాయి. వీటిలో పీలేరు ఏపీఐఐసీ లేఅవుట్-1లో 1118, లేఅవుట్-2లో 2500, లేఅవుట్-3 లో 1700, లేఅవుట్-4లో 2500 ఇవే కాకుండా గూడరేవుపల్లె పంచాయతీ కంకర ఫ్యాక్టరీ లేఅవుట్‌లో 689, ఆయిల్ సీడ్స్ లేఅవుట్‌లో 1146 పట్టాలు జారీచేశారు.

### విచారణతో దళారుల్లో గుబులుః

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే హౌసింగ్ పట్టాలపై దష్టి పెట్టింది. ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపించారు. ఇందుకోసం గృహనిర్మాణ, పంచాయతీ, రెవెన్యూ అధికారులను బందాలుగా ఏర్పాటు చేసి విచారణ నిమిత్తం కాలనీలకు పంపారు. విచారణ అధికారులు బందాలుగా ఏర్పడి అణువణువునా గాలిస్తూ ఎంతమంది నిర్మాణాలు పూర్తి చేశారు. వివిధ దశల్లో నిర్మాణాలు ఎన్ని జరుగుతున్నాయి. ఖాళీలు ఎన్ని ఉన్నాయి అని జల్లెడ పడుతున్నారు. ఈక్రమంలో దళారులుగా అవతారమెత్తిన నాయకులు ఏపీఐఐసీ లేఅవుట్-3లో భారీగా అవకతవకలకు పాల్పడి అక్రమార్కులకు పట్టాలు ఇచ్చారు. నాయకులే లబ్దిదారుల అవతారమెత్తి సుమారు వెయ్యి పట్టాలు అనధికారికంగా తీసుకున్నారు. ఇవి రూ.2లక్షలు నుంచి రూ.5లక్షలు వరకు అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు. విచారణ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లడంతో దళారుల్లో గుబులు రేపుతోంది. అక్రమంగా పొందిన పట్టాలు ఇతరులకు అమ్మడంతో వారికి ఏమి సమాధానం చెప్పాలి అని తలలు పట్టుకుంటున్నారు. ఏది ఏమైనా విచారణ పూర్తైతేగానీ తెలియని పరిస్థితి నెలకొంది.

### - పూర్తిస్థాయిలో విచారణః

పీలేరు మండలంలో భారీస్థాయిలో పట్టాలు జారీచేసి అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలతో విచారణ చేపట్టాం. విచారణ అనంతరం పూర్తి నివేదికను జిల్లా స్థాయి అధికారులకు అందజేస్తాం. ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు జారీచేసేందుకు చర్యలు చేపడుతాం. ఇప్పటికి పట్టాలు పొంది అన్ని అర్హత ఉంటే నిర్మాణాలు చేపట్టేందుకు అవకాశం కల్పించాం. అయినప్పటికి ఖాళీలు పెట్టడంతో వీటిపై దష్టి సారించాం.

రమణయ్య, హౌసింగ్ డీఈఈ పీలేరు.

# మంత్రిని కలిసిన కూటమి నాయకులు



కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

కడప జిల్లా పర్యటనకి విచ్చేసిన కడప జిల్లా ఇంచార్జ్ మంత్రి సవిత ను కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో చెప్పటబోయే అభివృద్ధి పనుల గురించి, భవిష్యత్ కార్యాచరణ గురించి కూటమి నాయకులతో మంత్రి సవిత చర్చించారు. మంత్రిని కలిసిన వారిలో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, కడప జిల్లా బిజెపి అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి, టీడీపీ జమ్మలమడుగు నియోజకవర్గ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ విజయమ్మ, టీడీపీ బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితిష్ రెడ్డి, బీజేవైఎం కడప జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్‌లు ఉన్నారు.

# సోలార్ రూట్ టాప్ ఏర్పాటుతో అధిక ఆదా



చిట్వేలి, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:

విద్యుత్ బిల్లులతో ఇబ్బంది పడుతున్న తరుణంలో సోలార్ రూట్ టాఫ్ ఏర్పాటుతో అధిక ఆదా పొందవచ్చని రాజంపేట ట్రాన్స్కో డిఈ రాజశేఖర్ రెడ్డి గృహ వినియోగదారులకు సూచించారు. మంగళవారం చిట్వేలి పంచాయతీ కార్యాలయం వద్ద ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం గురించి అవగాహన కల్పించారు. డిఈ మాట్లాడుతూ ఈ ఏర్పాటుకు బ్యాంకుల ద్వారా రుణాన్ని పొందవచ్చున్నారు. ఉత్పాదన ద్వారా మిగులు విద్యుత్ నుంచి ఆదాయం పొందవచ్చున్నారు. ఏడి మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ గృహ వినియోగదారులకు ఒక కిలో వాట్ విద్యుత్ ఉత్పత్తికి 30 వేలు,రెండు కిలోవాట్లకు 60 వేలు,మూడు కిలోవాట్లు ఉత్పాదనకు 78 వేలు ప్రభుత్వం నుంచి సబ్సిడీ లభిస్తుందన్నారు. తక్కువ ఖర్చుతో గృహాలకు విద్యుత్తును పొందే అవకాశం ఉందని తెలిపారు. స్థానిక ఏ ఈ జివి చలపతి మాట్లాడుతూ కేవలం 100 చదరపు అడుగుల స్థలంలో ఒక కిలో వాట్ సోలార్ రూట్ టాఫ్ ను అమర్చుకోవచ్చున్నారు. ఏపీఈపీడీసీఎల్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1912 సంప్రదించి మరింత సమాచారం పొందవచ్చున్నారు. కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి, కూటమి నాయకులు లారీ సుబ్బరాయుడు, సర్పంచ్ గుత్తి నరసింహ స్థానిక వినియోగదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వివిధ ఆలయాలలో

# కన్నుల పండుగగా రథసప్తమి వేడుకలు

బద్వేలు, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని పురాతన చరిత్రగల అనంతరాజపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రథసప్తమి వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. అలాగే శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సూర్య ప్రభ, చంద్రప్రభ, శేష వాహనము, గరుడ, అశ్వ, గజ వాహనము తదితర వాహనాలపై స్వామివారిని ఊరేగించి గుడి ఉత్సవం నిర్వహించారు. అలాగే పలు వేంకటేశ్వర స్వామి ఆలయాలలో వేడుకగా రథసప్తమి కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే భక్తులకు అల్పాహారం, అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.



# వైభవంగా రథ సప్తమి వేడుకలు



బద్వేలు అర్బన్ , ఫిబ్రవరి 4 , ప్రభాతవార్త:

పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీవేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి వీరేశాచార్యులు తెల్లవారుజామునుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సూర్య భగవానునికి హారతి ఇచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు పలువురు విశేషసంఖ్యలో తరలివచ్చి తమ భక్తిని చాటుకున్నారు. స్వామివారికి వివిధ రకాల పూలతో చేపట్టిన అలంకారం పలువురిని విశేషంగా ఆకట్టుకుంది. భక్తులకు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసరెడ్డి సహకారంతో ప్రసాదాలను అందించడం జరిగింది. ఈ రథసప్తమి వేడుకలకు సహకరించిన మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బుతి చంద్రశేఖర్, ఎస్‌వీఆర్ సెల్‌పాయింట్ మస్తాన్‌రాజా, తుమ్మలపెంట సురేష్‌బాబు, ఆవులేటి శేఖర్‌రాయల్ గాజుల కుమార్, రవీంద్ర యాదవ్, ఆకుల శ్రీనివాసులు, పెద్ది సుధాకర్ లతో పాటు పలువురు దాతలకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, ధనలక్ష్మి, మాడపూరు రమణ, సిద్దయ్య, పబ్బుతిసత్యనారాయణ, డాక్టర్ క్రాంతి కుమార్, చక్కా సుధాకర్, వార్త సర్క్యులేషన్ మేనేజర్ వెంకటేశ్వరరావు, ముచ్చర్ల సుధాకర్‌రావు సతీమణి సుజాత, అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్ లతోపాటు పలువురు భక్తులు, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఏడు వాహనాలపై ఊరేగిన శ్రీనివాసులు



బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఈ వో రామలింగారెడ్డిల ఆధ్వర్యమంలో మంగళవారం రథసప్తమి వేడుకలు ఘనంగా నర్వహించారు.ఆలయ పూజారి రమేష్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి వివిధరకాల ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారికి అలంకరించి పుష్పాలు పలువురిని ఆకట్టుకునేలా నిలిచాయి. తెల్లవారుజామునుంచే భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఇందులో భాగంగా ఏడు వాహనాలపై నిర్వహించిన స్వామివారి ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అలాగే ఈ వాహనాల గుడి ఉత్సవము పలువురు ఉభయదాతలో ప్రత్యేక బ్యాండు మేళ తాళాల మధ్యగుడి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కేవి.సుబ్బారావు, కొలిశెట్టి నాగరాజ, నారాయణరెడ్డి, నాగేంద్రరెడ్డి, నంద గోపాల్‌రెడ్డి, హజరత్, శేఖర్‌రెడ్డి,చాటకొండు ప్రసాద్, చిందుకూరి విజయ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, యర్రంరెడ్డి, సుధాకర్, పిచ్చయ్య, జయరామిరెడ్డి, నాగార్జున, ఆలయ సిబ్బంది రాజు, సాంబయ్య, కొండయ్యతో పాటు పలువురు కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా రథ సంప్తమి వేడుకలు

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 4 , ప్రభాతవార్త:



పట్టణంలోని తెలుగుగంగ కాలనీ అయప్పస్వామి ఆలయంలో వెలసిన శ్రీ మహాలక్ష్మి సమేత అనంత పద్మనాభస్వామి ఆలయంలో మంగళవారం రథసప్తమి వేడుకలు ఆలయ పూజారి వెంకటేశ్వరచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం పంచామృతాభిషేకం, వివిధ రకాల పూలతో స్వామివారికి అలంకరణ చేపట్టారు. పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని కాయకర్పూరం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ వేడుకలలో అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయ పూజారి వేంకటేశ్వరాచారి రథసప్తమి వేడుకలు నిర్వహించారు. ఆలయ ట్రస్ట్‌బోర్డు నిర్వాహకులు, కమిటి సభ్యులు పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన



కలకడ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

క్యాన్సర్ వ్యాధిభట్ల గ్రామీణ ప్రాంతాలను ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారులు మల్లికార్జున, కిషోర్ కుమార్‌రెడ్డిలు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన కలకడ, పాపిరెడ్డిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించిన ఆశాడే సందర్భంగా ఆశ వర్కర్లకు క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.మండలంలోని గ్రామాల్లో ఎన్సీడీ, సిడి సంబంధించి మూడు పర్యాయాలు గ్రామీణ ప్రాంతాలుగా అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు.మండలంలో ఉన్న క్యాన్సర్ బాధితులు 18 సంవత్సరాల నుండి పైబడిన వారికి క్యాన్సర్ పై స్కీనింగ్ చేయించడం దీనితో వచ్చే లాభాలను ప్రజలకు తెలియజేయడం కోసం ఆశాలకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం క్యాన్సర్ వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించాలంటూ ఆశాలు వైద్య సిబ్బంది కలసి ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మోహన్, జోహార్ బాబు, హెల్త్ సూపర్వైజర్ రామకృష్ణమ్మ, వెంకటేశ్వరరావు, ఎంపీహెచ్వో జయరామయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ రాజమ్మ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రథసప్తమి వేడుకలు



వాల్మీకిపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

తితిదే ఆధ్వర్యంలోని స్థానిక శ్రీ పట్టాభిరామాలయంలో మంగళవారం రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా సూర్యోదయం లోనే తిరుచ్చి వాహనాన్ని అధిరోహించిన సీతా సమేత శ్రీరాముడు వాల్మీకిక్షేత్రంలోని నాలుగమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అంతకుమునుపు ఆలయంలో సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమై నిత్యసేవలతో పాటు ఆలయంలో స్వామివార్లకు విశేషపూజలు నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా పెద్దఎత్తున భక్తులు స్వామివారికి కొబ్బరికాయ, కర్పూరంలను సమర్పించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వేద పండితులు కృష్ణస్వామి, బాషికాచార్యులు, ఆలయాధికారి కృష్ణరావు, నాగరాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైష్ణవి విద్యార్థుల సేవాభావం



పోరుమామిళ్ళ రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాత వార్త :

పట్టణంలోని వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు మంగళవారం వివేకానంద సేవాశ్రమాన్ని మంగళవారం సందర్శించి బట్టలు, పండ్లు, కూరగాయలు వంటివి అందచేసి తమ సేవా భావాన్ని చాటుకున్నారు. సేవాశ్రమంలోని అవ్వతాతలను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అమ్మనాన్నల పట్ల ప్రేమతో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఆశ్రమం లోని సేవలు ప్రత్యక్షంగా చూడటం వల్ల పిల్లలకు సామాజిక స్పృహ కలగుతుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ పి.రామకృష్ణ ఆశ్రమానికి కావాల్సిన నిత్యావసర సరుకులు అందచేశారు. ఉపాధ్యాయులు కొంత ఆర్థిక సహాయం కూడా చేశారు. అనంతరం ఆశ్రమ వాసులకు భోజనాలు ఏర్పాటు చేశారు. సేవాతత్పరత కలిగిన విద్యార్థులకు నిర్వాహకులు ప్రశంసాపత్రాలను బహుకరించి అభినందించారు.

# జిల్లా అటవీ అధికారులను కలిసిన రితీష్‌రెడ్డి

పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:



జిల్లా అటవీ కార్యాలయంలో జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్‌ని బద్వేల్ నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ సమన్వయకర్త రితీష్ రెడ్డి, బి.జె.పి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్నలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలోని కాశినాయన మండలం వరికుంట్ల గ్రామ సమీపంలో గల నల్లమల అటవీ ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న జ్యోతి క్షేత్రంలో శ్రీ అవధూత కాశిరెడ్డి నాయన స్వామి దేవస్థానం ఫారెస్ట్ భూభాగంలో ఉందని గత కొద్దిరోజులుగా భక్తులకు అధికారులకు మధ్య వివాదం నెలకొన్న విషయాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. అయితే అధికారులు ఎలాగైనా ఈ సమస్యపై దృష్టి సారించి భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఆలయ నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు వచ్చే విధంగా అధికారులు సహకరించాలని వారు కోరారు. అలాగే ఈ మాసంలో వచ్చే మహాశివరాత్రి రోజున జ్యోతి క్షేత్రానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో వాహన సౌకర్యం లేకపోతే అటవీ ప్రాంతంలో కాలినడకన భక్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉందని కావున వాహనాలకు తాత్కాలిక అనుమతులు ఇవ్వాలని కోరారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో టీచ్ వేవ్ ప్రదర్శన

కమలాపురం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

నగర పంచాయతీలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో టీచ్ వేవ్ 2025 ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎమ్మెల్యే పుత్ర. కృష్ణ చైతన్య రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి, ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా దేవీ సరస్వతికి విద్యుత్ దీపారాధన చేశారు. కళాశాల విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి ఎమ్మెల్యే విలువైన సూచనలు సలహాలు ఇచ్చి, సృజనాత్మక ప్రాజెక్టులకు పేటెంట్లు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర స్థాయి మరియు ప్రాంతీయ స్థాయిలో టెక్‌ఫెస్టుల్లో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను అభినందిస్తూ, వారికి 10,000 నగదు బహుమతిని అందజేసి ప్రోత్సహించారు. భవిష్యత్‌లో పాలిటెక్నిక్‌లో చేరే విద్యార్థులకు ఆదర్శ విద్యార్థులుగా నిలవాలని సూచించారు.ఈ ప్రదర్శనను పరిసర ప్రాంతాల నుండి 1,800 2,000 పైగా హైస్కూల్ విద్యార్థులు తమ సైన్స్ ఉపాధ్యాయులతో కలిసి సందర్శించారు. విద్యార్థులు ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించి, పాలిటెక్నిక్ విద్య మరియు సాంకేతిక ప్రగతిపై అవగాహన పెంచుకున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధ్యాపకులు, విద్యార్థులు మరియు సహాయక ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, మండల అధికారులు తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పరవాసుదేవ అలంకరణలో శ్రీ లక్ష్మిజనార్ధనస్వామి

రామసముద్రం.ఫిబ్రవరి4ప్రభాతవార్త



మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మి జనార్ధన స్వామి వారి రథసప్తమి వేడుకలలో భాగంగా మంగళవారం స్వామి వారు పరవాసుదేవ అంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో మంగళవారం రథసప్తమి వేడుకలకు అంకురార్పణ జరిగింది. ఈ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారథి బటర్, కులశేఖర్ బటర్ తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారి దశావతారాలలో భాగంగా ప్రతిరోజు ఒక్కో అవతారంలో భక్తులకు స్వామివారు దర్శనమిస్తారని ఆర్చకులు తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా ఈనెల 11న మంగళవారం భూదేవి సమేతంగా శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి కళ్యాణోత్సవం, 12న శనివారం స్వామివారి బ్రహ్మరథోత్సవం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# అంతర్ రాష్ట్ర క్రీడా పోటీలు



రైల్వే కోడూరు ఫిబ్రవరి 4 ప్రభాత వార్త:

మండలంలోని అనంతరాజుపేట డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో అంతర్ రాష్ట్ర క్రీడా, సాంస్కృతిక పోటీలను ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ కే గోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఏఎస్పి మనోజ్ రామ్ నాథ్ హెగ్డే, డి.ఎస్.ఎ డాక్టర్ సూర్యకుమారి అసోసియేట్ డీన్‌పిటి శ్రీనివాస్, ఓఎస్ఏ సదరున్నీసా, డాక్టర్ రూత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని ముఖ్యంగా ఉద్యాన విద్యార్థులకు అనేక అవకాశాలు, సౌకర్యాలను ఉపయోగించుకుని ఉన్నత స్థానాలకు చేరాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తారని ఉద్యాన విద్యార్థులకు చదువు, పరిశోధనలకే పరిమితం కాకుండా క్రీడలలోనూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాజంపేట ఏఎస్పి మనోజ్ రామ్‌నాథ్‌హెగ్డే మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. డీఎస్ఏ డాక్టర్ సూర్యకుమార్ మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో అదనపు నైపుణ్యాలు లభిస్తాయని వీటి ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. అనంతరాజుపేట ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్‌పిటి శ్రీనివాస్ ప్రసంగిస్తూ ఈ పోటీలకు 9 కళాశాల నుంచి 450 మంది విద్యార్థులు పాల్గొంటున్నాంన్నారు. ఈ కార్యక్రమాలకు ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టంగా ఏర్పాటు చేశామని పిటి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్‌లు డాక్టర్ దొరార్జీరావు, నాగరాజు, ఓ ఎస్ ఏ డాక్టర్ సయ్యద్, చివరిగా శుక్రవారం సాయంత్రం నిర్వహించే ముగింపు కార్యక్రమంలో ట్రోఫీలు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తారు.

# అవగాహనతోనే క్యాన్సర్ నివారణ సాధ్యం



కె.వి పల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

అవగాహనతోని క్యాన్సర్ నివారణ సాధ్యమని డాక్టర్ రేష్మ తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కంభంవారిపల్లె మండలం, గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ రేష్మ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది క్యాన్సర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా ప్రతిరోజు సంపూర్ణమైన ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయటం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించటం ద్వారా క్యాన్సర్ని నివారించవచ్చన్నారు. ప్రమాద కారకాలైన ధూమపానం, మద్యపానం, గుట్కా, పాన్, తంబాకు, ఖైని లాంటి వాటికి, అసురక్షితమైన లైంగిక విధానాలకు, బహుళ లైంగిక సంబంధాలకు దూరంగా ఉండటం క్యాన్సర్ నివారణలో చాలా ముఖ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారిణి భాగ్యలక్ష్మి, పబ్లిక్ హెల్త్ నర్స్ రమాదేవి, పర్యవేక్షకులు రుక్మిణి పురుషోత్తం, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



పులివెందుల రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పులివెందుల నియోజకవర్గ తెదేపా ఇంచార్జి మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి (బి.టెక్ రవి) అన్నారు. లింగాల మండలంలోని వెలిదండ్ల పంప్ హౌస్ వద్ద మంగళవారం మోటర్ స్విచ్ ఆన్ చేసి నీటిని ఆయన విడుదల చేశారు. నీటి విడుదల అనంతరం మీడియాతో మాట్లాడారు. 10 ఏళ్ళు వై.ఎస్.ఆర్., జగన్ సిఎంలుగా పని చేశారని, అయినా కూడా పులివెందుల ప్రజలకు త్రాగునీటి ఎద్దడిని తీర్చలేక పొయ్యారన్నారు. జూదం ఆడేవాళ్ళను ఆడించే వాళ్ళను ప్రక్కన పెట్టుకొని జూదం గురించి ఆయన మాట్లాడడం విడ్డూరంగాగా ఉంది అన్నారు. మేము పులివెందులలో జూదం ఆడే క్లబ్‌లను కూడా మూయించామని, జూదంను పులివెందులలో కట్టడి చేయడం జరిగిందన్నారు. పులివెందులలో ఎక్కడా కూడా జూదం లేదన్నారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ రాజు చెప్పినట్లు పులివెందుల ఎమ్మెల్యే మీద అనర్హత వేటు పడటం ఖాయం అని, పులివెందులకు ఉపఎన్నిక వస్తుందన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని పులివెందులలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగింది అన్నారు. అందులో భాగంగానే పులివెందుల నియోజకవర్గంలో అన్ని చెరువులను నింపుతున్నామని, నీటి సమస్య ఉన్న చోట మా ప్రభుత్వం బోర్లు వేయించి పులివెందుల ప్రజలకు నీటి సమస్య రాకుండా మా ప్రభుత్వం అన్నివిధాలా ప్రజలకు మంచి చేస్తుందని తెలిపారు.

# క్యాన్సర్‌పై అవగాహన సదస్సు



పీలేరు, ఫిబ్రవరి 04 ప్రభాతవార్తః

పీలేరు పట్టణం సీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో పీలేరు లయన్సుక్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని మంగళవారం జరుపుకున్నారు. ఇక్కడ పాల్గొన్న సూపరింటెండెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో క్యాన్సర్ వ్యాధి రోజురోజుకు పెను ప్రమాదం కానున్నదన్నారు. మనిషికి ఆహారపు అలవాట్లే క్యాన్సర్ ముప్పుకు కారణమన్నారు. రోడ్డుపై లభించే చిరుతిండ్లు, జంకుఫుడ్ తదితర పదార్థాలు తినడం వల్ల క్యాన్సర్‌గా మారి ప్రాణం మీదకు వస్తున్నదన్నారు. ఇలాంటి అలవాట్లకు దూరంగా ఉండి ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు చేయించుకుని వ్యాధి నిర్ధారణ చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో లయన్సుక్లబ్ ప్రెసిడెంట్ పామిడి మహేష్, సీఎన్ఆర్ కళాశాల కరెస్పాండెంట్ విజయభాస్కర్‌రెడ్డి, లయన్సుక్లబ్ కోశాధికారి చెంగయ్య, బోదేషావలి తదితరులు పాల్గొన్నారు.